## సమస్యపై ప్రశ్నిస్తే
# చెప్పులతో భౌతిక దాడులా?
### అఖిలపక్ష పార్టీల నాయకుల డిమాండ్



**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

చిమ్మపుడి గ్రామంలో అనేక రకాల ప్రజా సమస్యలపై,విద్యార్థుల, యువకుల సమస్యపై పోరాడుతున్న డి. వై. యఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పై సమస్యపై ప్రశ్నిస్తున్నాడని జిర్ళించుకోలేక అహంకారంతో మండల వైస్ యం.పి.పి గుత్తా రవి చెప్పుతో దాడి చేశాడని, వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి గ్రామంలో ప్రశాంత వాతావరణంకి కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర.శ్రీకాంత్,కాంగ్రెస్ మండల నాయకుడు మారం.కరుణాకర్ రెడ్డి, సీపీఐ మండల నాయకులు జూల.వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక రఘునాదపాలెం మండల పోలీస్ స్టేషన్ లో చింతల.రమేష్ పిర్యాదు చేశాడు. అనంతరం రమేష్ స్వగ్రామం చిమ్మపుడి గ్రామంలో ఆయన ఇంటి వద్దకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర.శ్రీకాంత్,సీపీఎం,సీపీఐ, కాంగ్రెస్ అఖిలపక్ష పార్టీల నాయకులు రమేష్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం శివారులో ప్రభుత్వ భూమి ఉంది దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిన్న అఖిలపక్ష పార్టీల నాయకులతో పాటు చింతల.రమేష్ పోయాడని నేపంతో,గ్రామంలో యస్.యఫ్.ఐ, డి.వై. యఫ్.ఐ గా విద్యార్థులు, యువకుల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ పోరాడుతున్నాడని, దానిని జీర్ణించుకోలేక ఇలా భౌతిక దాడులకు పాల్పడటం పిరికిపందా చర్య అన్ని,సమస్యలపై ప్రశ్నిస్తే చెప్పుతో ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉన్న వైస్ యం.పి.పి ఇలా ప్రశించే వారిని అహంకారంతో భూతులు తిడుతూ చెప్పుతో దాడి చేయడాని ప్రజాస్వామ్య వాదులందరు తీవ్రంగా ఖండించాలని వారు తెలిపారు.ఇలా గ్రామంలో ప్రశ్నించే వారందరిపై భౌతిక దాడులకు పాల్పడుతూ అధికార పార్టీ అండతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వెంటనే చింతల.రమేష్ పై చెప్పుతో గాయపర్చిన గుత్త రవి పై కేసు నమోదు చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొవాలని,గ్రామంలో ప్రశాంత వాతావరణం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దొంగల.తిరుపతిరావు,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జోనెబోయిన.పాపయ్య,సీపీఐ గ్రామ కార్యదర్శి ప్రొద్దుటూరి.వెంకట్ రెడ్డి, యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు తుడుం. ప్రవీణ్, డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు నవీన్,నరేష్, కే.వి.పి.యస్ జిల్లా నాయకులు బొట్ల. సాగర్,గిరిజన సంఘం మండల అధ్యక్షుడు గుగులోత్ కుమార్, అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు రావులపాటి నాగరాజు ప్రసన్న, అల్లు వెంకట్ రెడ్డి, భద్రరెడ్డి, గోవర్ధన్, రాకేష్, నవీన్, వెంకటేష్, సందీప్, లింగయ్య, సాయి రాం తదితరులు పాల్గొన్నారు.

## 20న మున్నూరు కాపు
# వన సమారాధన



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించాలని సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. నగ శివారు ప్రకాష్ నగర్ లోని కాళ్ల రామారావు మామిడి తోటలో ఆదివారం ఉదయం 10:30 నుంచి కొనసాగే కార్యక్రమానికి కాపు సోదరులు పెద్ద ఎత్తున తరలి రావాలని సంఘం పిలుపునిచ్చింది. మంగళవారం స్థానిక బుర్హాన్ పురంలో సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపుల్లో ఐకమత్యం, రాజకీయ చైతన్యం, సేవాభావం పెంపొం దించేందుకు వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కాపు ఫెడరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కాపులకు ప్రోత్సాహం అందించినట్లవుతుందని అన్నారు. ఫెడరేషన్ ఏర్పాటు కొరకు కాపు ప్రజా ప్రతి నిధులంతా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఇటీవలే కోకాపేటలో మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవనానికి శంకుస్థాపన చేసుకున్నామని చెప్పారు. కాపుల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పెద్ద పీట వేస్తున్నారని వద్దిరాజు రవిచంద్ర గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాలోని కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టి రంగారావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసి కృష్ణ, నాయకులు మేకల బిక్షమయ్య, కె. విజయ్ కుమార్, పసుపులేటి దేవేందర్, పసుపులేటి వెంకట్, రాపర్తి శరత్, శీలంశెట్టి వీరభద్రం, పొన్నం వెంకటేశ్వర్లు, ఉండీల గంగాధర్, ఆళ్ల కృష్ణ, మలిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ రాష్ట్ర కమిటీ ఎన్నిక









**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో జరిగిన జరిగిన తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ మహాసభలు విజయవంతం జరిగాయి.నూతన రాష్ట్ర కమిటీకి ఖమ్మం జిల్లా నుండి ఆరుగురు సభ్యులను, మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గంలోకి ముగ్గురిని ఎన్నుకున్నారు. నూతన తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్.వీరయ్య, జనరల్ సెక్రటరీగా పుప్పాల శ్రీకాంత్ ను ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ మొత్తంగా 53 మందిని ఎన్నుకోవడం జరిగింది. అందులో 21 మందిని కార్య వర్గంలోకి తీసుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా వై.విక్రమ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లా ఉపేందర్, తుమ్మ విష్ణును రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. అలాగే రాష్ట్ర కమిటీ లోకి ధరావత్ రాందాస్, దండగల ఉపేందర్, జెసిబి వెంకటేష్ లను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ మహాసభలు ఖమ్మం నగరంలో జరపటానికి హార్దికంగా, ఆర్థికంగా సహకరించిన వ్యక్తులకు, సంస్థలకు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాకు ధన్య వాదాలు తెలియ జేశారు. భవిష్యత్తులో రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీలు తీసుకునే నిర్ణయాలకు అను గుణంగా రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

## ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కంపెనీ ప్రధాన కార్యదర్శిగా ఎం. ప్రసాద్



**ఖమ్మం, కెరటం న్యూస్**–ఇటీవల జరిగిన ఎన్.పి.డి.ఈ.ఎల్ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పలు జిల్లాల సమావేశంలో ఎన్నికలు ఆర్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగాయి. ఎన్.పి.డి.ఈ.ఎల్ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కంపెనీ ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఖమ్మం ప్రాంతానికి చెందిన ఎంప్రసాద్ ఎన్నికయ్యారు. ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలోనూ, వివిధ సమస్యలపై జరిగిన ఆందోళన కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులుగా జీ ప్రభాకర్ రెడ్డి, సిఐటియు, అధ్యక్షులుగా జి.ఆంజనేయులు, జగిత్యాల జిల్లా.లైన్ ఇన్స్పెక్టర్.ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం జిల్లాకు చెందిన. ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఖమ్మం. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి. వెంకట్ రాజు, భద్రాచలం.ఫోర్ మెన్. జాయింట్ సెక్రెటరీగా వరంగల్ ప్రాంతానికి చెందిన. ఎల్ శ్రీనివాస్. జె ఏ ఓ.ఎన్నికయ్యారు. పలువురు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై స్పందిస్తానన్నారు.

# క్షేత్రపర్యటనతో మనో వికాసం



**ఖమ్మం, కెరటం న్యూస్**

విద్యాపర్యటనలో భాగంగా స్థానిక త్రివేణి పాఠశాల ప్రీప్రైమరీ విద్యార్థులు నగరంలోని రోటరీ నగర్ మొక్కల నర్సరీని సందర్శించారని పాఠశాల డైరెక్టర్ డా గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రపర్యటన ద్వారా పుస్తకాల ద్వారా పరిచయమైన విజ్ఞానం, ప్రత్యక్షంగా సులభంగా అవగాహన అవుతుందని తెలిపారు. నర్సరీలోని వివిధ రకాల మొక్కల గూర్చి, వివిధ రకాల పూలు, వాటి రంగులను గురించి పిల్లలకు వివరించారు. ప్రత్యక్ష పర్యటనలో పిల్లలు చాలా ఉత్సాహంగా, పూబాలల మాదిరి కేరింతలతో ఆనందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి-కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై. వెంకటేశ్వర రావు, సి.ఆర్.వో మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, అకడమిక్ ఇంచార్జ్ ముస్తఫా, ఐఐటి అకడమిక్ ఇంచార్జ్ అశోక్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

